# నెల్లూరుమండల ఫిలింనిర్మాతల, 12 సం॥ల అవిరళకృషి

## 70 లక్షల పెట్టుబడితో కండలరిగిపొయ్యేట్టు చేతులకష్టం జేస్తున్నారు. కష్టం మనది, ఫలితం పరాయివారిది.

## ★ ★ ★ దీన్ని సమీకరించి పెద్దయెత్తున కళారచన సాగించమని సలహా ★ ★ ★



### శ్రీ రామాఫిలిమ్సు

వీరు 1936లో చిత్ర నిర్మాణానికి పూనుకున్నారు. తెలుగు చిత్రాలుమాత్రంతీసి అంతర్విరోధాలవల్ల మానుకున్నారు. లేకపోతే యీపాటికి 12 సం॥ం లీవితంలో చిత్రకళాప్రపంచంలో వీరు ప్రధాన స్థానమాక్రమించి యుండవలసినది.

పేరుతీసిన చిత్రాలు

| | | |
|---|---|---|
| 1936 లో 'సతీ తులసి' | | |
| దీని నిర్మాణఖర్చు— | | రు 1,30,000 |
| 1937లో. 'నల దమయంతి' | | రు 2, 25,000 |

### దుండూరు రామానుజం శెట్టిగారు

వీరు సినిమా ప్రపంచంలో అదృష్టశాలకులు. మొదటిసారిగా 'వెంకటేశ్వరమహాత్మ్యం' ఫిలిం నిర్మాణంతో మంచిదినాలు ప్రారంభించినవి. ఫేమస్‌ఫిలిం ద్వారా తీసిన రెండుచిత్రాలు గాక, యీనాడు డిస్ట్రిబ్యూటర్లుగా మంచిపేరు. వ్యాపారదక్షత సంపాదించుకున్నారు. వీరు నేడు హిందీ-తెలుగు-తమిళ చిత్రాలకెన్నిటికో డిస్ట్రిబ్యూటరుగావుండి వరిశ్రమను నడిపిస్తున్నారు.

పేరుతీసిన చిత్రాలు.

| | |
|---|---|
| 1930 లో 'వెంకటేశ్వరమహాత్మ్యం' | 1,75,000 |
| 1939 లో 'ధర్మపత్ని' | రు 1,25 000 |
| 1946 లో 'నారద-నారది' | రు 1,00,000 |

డిస్ట్రిబ్యూషన్

| | |
|---|---|
| ఫేమస్‌ఫిలిమ్ సర్క్యూటు ద్వారాతెలుగు ఫిలిములకు పెట్టించిన మొత్తం | 4,00,000 |
| హిందీ ఫిలిములకు పెట్టించిన మొత్తం. | 5,00,000 |

### ఘంటసాల బలరామయ్యగారు

వీరు ప్రారంభంలో 1936 లో శ్రీ రామా ఫిలిమ్సు స్థాపకుల కారకులు. మన ధనికులకు యీ క్రొత్త వ్యాపారంలో అనుభవం లేనందున పొరపొచ్చంవల్ల ఆ ఫిలింకంపెనీ విచ్ఛిన్నమైయుంది.

తర్వాత బలరామయ్య స్వంతంగ్రహించి ఒకరిద్వారా ఫిలిమ్సుద్వారా ఒకటి రెండు చిత్రాలు నిర్మించారు. కాని పెట్టుబడిదారులు అనుభవజ్ఞులుగాని కారణంతో చిన్నచిన్న విషయాలలోవచ్చిన కీచులాటలవల్ల ఆ కంపెనీకూడా కొంతెగిపోయింది.

తర్వాత యితర్ల భాగాలులేకుండా తన బుద్ధిబలం, తన ప్రతిభావిశేషంతో ఒక ఫిలింకంపెనీ నిర్మించారు. దానిపేరే 'ప్రతిభా ఫిలిమ్సు-లిమిటెడ్'. ఇది సార్థకనామమైయున్నది. దీనిద్వారా పేరు సంపాదించుకున్నారు. స్వతంత్రవ్యాపారంగా 4 చిత్రాలు నిర్మించారు. ఇంకా మూడు నిర్మాణంలో వున్నవి.

ఆ వివరం

వీరుతీసిన చిత్రాల జాబితా—

| | |
|---|---|
| 1938 లో 'భక్త మార్కండేయ' | రు 1,00,000 |
| 1939 లో 'మహిరావణ' | .. 2,50,000 |
| 1941 లో 'పార్వతి' | .. 1,20,000 |
| 1943 లో 'గరుడ గర్వభంగం' | .. 1,20,000 |
| 1944 లో 'సీతారామజననం' | .. 1,70,000 |
| 1946 లో 'ముగ్గురు మరాటీలు' | .. 4,00,000 |
| నిర్మాణంలోవున్నవి— | |
| 'బాలరాజు' | .. 2,75,000 |
| 'స్వప్నసుందరి' | .. 2 00,000 |
| 'కాయిదారా' | .. 4,00,000 |

### వై. వి. రావుగారు

(జగదీశ్ ఫిలిమ్సు)

రాష్ట్రీయ సినిమా వ్యవసాయంలో ఆరితేరిన తెలుగు. ఈ కళలో సిద్ధహస్తుడు. నటన, దర్శకత్వము, ఎడిటింగ్, వ్యవహారము, అదియుదిన చేల అన్నీ వీరికి కరతలామలకముయి. మద్రాసు ఫిలిము జగత్తులో వీరిదే ప్రధానపాత్ర.

తమిళం, తెలుగు, కన్నడం, హిందీ, ఇంగ్లీషు లలో సాహిత్యవిజ్ఞానం సంపాదించారు. దర్శకుడుగా తమిళ తెలుగులలో యిదివరకు యెన్నియో చిత్రాలను నిర్మించారు. వీరుతీసిన తమిళ 'సావిత్రి'తో వీరి పేరు తమిళనాడులో మారుమ్రోగిపోయింది. ప్రపంచంలో తమిళంలోను, తర్వాత తెలుగులోను చిత్రముల నిర్మించారు. నేడు సంకల్పంతో 'లవంగి' చిత్రాన్ని హిందీలోను, 'రామదాసు' హిందీ-తమిళం లోను తీస్తున్నారు. ఒకమాసంలో యీపని పూర్తి జేసుకుని మద్రాసు వస్తున్నారు.



వీరుతీసినచిత్రాలు

తమిళం

| | |
|---|---|
| 1938 లో 'మీరాబాయి' | రు 1,25,000 |
| .. 'స్వర్ణలత' | .. 1,00,000 |
| 1945 లో 'లవంగి' | .. 3,00,000 |

తెలుగు

| | |
|---|---|
| 1939 .. 'మళ్లీ పెళ్లి' | .. 1,30,000 |
| 1940 .. 'విశ్వమోహిని' | .. 1,30,000 |
| 1941 .. 'సత్యభామ' | .. 1,30,000 |
| 1944 .. 'తహశీల్దార్' | .. 1,50,000 |

నిర్మాణంలోనున్నవి

| | |
|---|---|
| 1947 .. 'లవంగి' (హిందీ) | .. 3 00,000 |
| .. .. 'రామదాసు' (హిందీ-తమిళం) | 5,00,000 |

### గుప్త గారు

1935 లో శ్రావణి గుప్తగారు ద్రౌపదిమానసంరక్షణ చిత్రం నిర్మించారు. దీనికైన మొత్తం రు 1,20,000 లు. అనుభవం చాలనందున, చనాలవల్ల వీరికృషికూడా చెల్లుబడిపోయింది.

### కాలచక్రం

పింగళి కోండూరు వద్దయ్య ప్రభృతుల కృషి ఈ చిత్రానికి రు 125000 లు దారబోశారు. 'సదినాం సాగరంగనా' అన్నట్లయింది - తన, అనుభవము, నిష్కళంకంగా దనమా, శిక్షణ లేనిన చేతగాని వ్యాపారము.



ఘంటసాల బలరామయ్యగారు

### అహమద్ ఖాన్‌గారు

వీరు కొత్తగా ప్రవేశించారు. 1939 లోనే అచిత్రప్రపంచంలో కాలుపెట్టారుగాని అకాలు పాతిగా నడిపలేదు.

ఎట్లయితేనేం చాలా ఫిలిములకు వీరు డిస్ట్రిబ్యూటరుగా వున్నారు. దీని మీద పెట్టిన వివరం

| | |
|---|---|
| తెలుగుఫిలిములమీద | రు 50 000 |
| హిందీఫిలిములమీద | 2,00,000 |

### ఛత్రపతిఫిలిమ్సు

ఇది కోవూరు రేవేలవారికృషి. వీరు "రాధిక" చిత్రాన్నినిర్మించారు. దీనికి సుమారు రు1,50,000 పెట్టుబడి పెట్టినట్లుంటారు.

### సువర్ణలతా పిక్చర్సు

వీరి కృషిజులలో ప్రథములు రాళ్ళపూరు సదాశివరావుగారు, ద్వితీయులు వి. డి. ప్రసాదరావు మున్నగువారు.

వీరి "సువర్ణమాల" చిత్రనిర్మాణం మద్రాసులో జరుగుచున్నది. దీనికిపెట్టుబడిసుమారు 1,50,000

—కాలవ 7 పేజీలో


# దీపావళికిమాత్రం

# తగ్గింపు

బెంగుళూరు సిల్కు చీరెలు

2 అంగుళాల సరిగంచులో

| | |
|---|---|
| 6 గజాలు | రు 72—0—0 |
| 7 .. | రు 84—0—0 |
| 8 .. | రు 96—0—0 |

ఫ్యాన్సీబార్డరులో

| | |
|---|---|
| 6 గజాలు | రు 62—0—0 |

బనారసు సిల్కు చీరెలకు

నూటికి 20 రూపాయలు తగ్గింపు

## భారతీ మార్టు

నెల్లూరు


Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 176 Dandavari St. & 99 Thipparajuvari St, Nellore.